GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
గురువారం 1-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## కోమటిరెడ్డి స్థానిక సంస్థలలో
# ఎన్నికల్లో చుక్కెదురు



### రాజకీయ విశ్లేషణలో రాజన్న వెనకడుగు..!
### గతంతో పోలిస్తే పొలిటికల్ అనాలసిస్ మందగింపు..

దండిగా అభిమానులే కాక, మెండైన మనసుతో వెనకడుగు వెయ్యని ఎన్నో సేవలతో, నిత్యం ప్రజల గురించి ఆలోచించే మునుగోడు ఎమ్మెల్యే, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, మొన్న జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో చుక్కెదురైంది. ఆయన చేసే ప్రతి ఒక్క సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా, ప్రతి శాఖకు ఒక వ్యక్తిగత సహాయకులను పెట్టుకున్నారు ఆయన.



**క్రైమ్ మిర్రర్, పొలిటికల్ బ్యూరో :** ఆయా శాఖలలో ఉన్న లోటుపాట్లు, చెయ్యాల్సిన అభివృద్ధి పనులను, ఆ శాఖకు చెందిన పిఏలు ఎప్పటికప్పుడు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి తెలియపరుస్తూ ఉంటారు. తద్వారా సమన్వయ లోపం లేకుండా, ఎప్పటికప్పుడు ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందేలా ఆయన చర్యలు తీసుకుంటారు. కానీ గతంలో రాజగోపాల్ రెడ్డి దగ్గర ఉన్న రాజకీయ విశ్లేషణ, ప్రస్తుతం మందగించి ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.. ఒక మహా నాయకుడిని పడగొట్టాలంటే, ఆయన చుట్టూ ఉన్న మేధావి వర్గాన్ని తొక్కాలని

### న్యూఇయర్ సందర్భంగా హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు..
# రాత్రి 11 నుంచి ఫ్లైఓవర్లు బంద్

న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ నేపథ్యంలో హైదరాబాద్‌లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఇవాళ రాత్రి 11 గంటల నుంచి 2 గంటల వరకు ఆంక్షలు కొనసాగున్నాయి. ఇక బేగంపేట, టోలీచౌకీ ఫ్లైఓవర్ మినహా మిగతా ఫ్లైఓవర్లన్నీ రాత్రి 10 నుంచి జనవరి 1వ తేదీ ఉదయం వరకు అవసరాన్ని బట్టి బంద్ చేస్తామని ఇంచార్జి ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. అన్ని ప్రైవేటు వాహనాలు సిటీలోకి రాకుండా ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా వెళ్లాలని సూచించారు. ట్యాంక్‌బండ్, నెక్లస్ రోడ్ వంటి చోట్ల రాత్రి 11 గంటల నుంచి తెల్లవారుజామున రెండుగంటల వరకు వాహనాల రాకపోకలు నిషేధిస్తున్నట్లు పేర్కొన్నారు. 217 ప్రాంతాల్లో తనిఖీలు చేస్తారని, ట్యాంక్‌బండ్, ఎన్‌టీఆర్ మార్గ్, నెక్లస్‌రోడ్ వంటి రద్దీ ప్రాంతాలు, షాపింగ్ మాల్స్ ఉన్నచోట ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వివరించారు. ఫ్లైట్ టికెట్ ఉంటేనే పీవీ ఎక్స్‌ప్రెస్ హైవే పైకి అనుమతించనున్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు రాత్రి ఎనిమిది గంటలనుంచే కొనసాగుతాయని తెలిపారు.

# మంథని అంబేద్కర్ చౌక్‌లో కాంగ్రెస్ నిరసన

- అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం
- వ్యక్తిగత దూషణలకు రాజకీయాల్లో చోటు లేదు
- అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించాలి
- ఇకపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ప్రజలే సమాధానం చెబుతారు

8లో

# కోమటిరెడ్డికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎదురుదెబ్బ..?!




చూస్తారు అవతలి వ్యక్తులు. మేధావి వర్గాన్ని దాటి నాయకుడిని తాకాలంటే, అనుకున్నంత ఆశామాషీ కాదనే చెప్పుకోవాలి. ప్రజా సేవలో ప్రజా ప్రతినిధిగా ఉన్న క్రమంలో, చుట్టూ ఏమి జరుగుతుందో గమనిస్తూ, ఎప్పటికప్పుడు అలర్ట్ చేసే వ్యక్తులు లేకపోతే, రోజు రోజుకు ఆ నేత బలహీనుడు అవుతాడనే చెప్పవచ్చు.. గతంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వద్ద ఉన్న, మేధావి వర్గం పని తీరు అంతాఇంతా కాదంటారు రాజకీయ విశ్లేషకులు. రాజకీయంగా ఏ గ్రామంలో ఏ విధమైన ఎత్తుగడలు వేస్తున్నారు.. ఏ నాయకుడికి ఏ విధమైన ప్రజల మద్దతు ఉందనే అంశాలపై, పూర్తి అవగాహన ఉన్న వ్యక్తులు, నేడు కోమటిరెడ్డి వైపు లేకపోవడమే ఇందుకు కారణమని చెప్పవచ్చు.. గ్రామీణ ప్రాంతాలలో మారుతున్న రాజకీయాలకు అనుకూలంగా, అక్కడ ఉన్న నాయకులకు సమాచారం అందించి, సమస్య పెరిగి పెద్దది కాకముందే, తుదముట్టించే పరిజ్ఞానం ఉన్న వ్యక్తులు వెంట లేకపోవడమే, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంచనాలు తలకిందులు అవుతున్నాయని తెలుస్తుంది. మొన్న జరిగిన స్థానిక ఎన్నికల్లో, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రచారం చేసిన గ్రామాలలో అభ్యర్థులు ఓడిపోవడం, ఈ లోటును సూటిగా వేలెత్తి చూపిస్తుంది. కింది స్థాయి రాజకీయాలను ఫిల్టర్ చేసి, కోమటిరెడ్డికి అందించే కుడి భుజం లాంటి వ్యక్తులు లేకపోవడంతో.. కాంగ్రెస్ కార్యకర్తలకు, రాజన్నను నమ్ముకొని వెంట నడిచే నాయకులకు, అభిమానులకు ధైర్యం కరువైంది. ఆయన పీఏగా సతీష్ రెడ్డి పనులు చేసిన సమయంలో, కార్యకర్తలను సమన్వయం చేయడంలోనైనా, నిరాశతో ఉన్న కార్యకర్తలకు భరోసా ఇవ్వడంలోనైనా, పార్టీ కార్యకర్తలు, అభిమానులు క్యాంప్ ఆఫీస్ కు వెళ్లినా, ప్రజలు కష్టాలలో ఉన్నా, పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కినా, అత్యవసర ఆసుపత్రి చికిత్స కొరకైనా, ఏదైనా పని కోసం జిల్లా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లినా, రాష్ట్ర పరిధిలో ఎక్కడైనా కార్యకర్తలకు, సొంత నియోజకవర్గ ప్రజలకు పనులు ఉంటే, రాజగోపాల్ రెడ్డి తరుపున సతీష్ రెడ్డి కి ఫోన్ చేస్తే అండగా ఉంటాడని బలమైన నమ్మకం ఉండేది.. ఈ క్రమంలోనే పీఏ సతీష్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డికి దూరం అవ్వడంతో, నిజమైన కార్యకర్తలు, అభిమానులు అత్యవసర పరిస్థితిలో ఇబ్బంది పడుతున్నారు. పది సంవత్సరాలు పార్టీ అధికారంలోకి రావడానికి, అహర్నిశలు కష్టపడ్డ కార్యకర్తలకు, నాయకులకు అధికారం వచ్చినా, సొంత పార్టీ ఎమ్మెల్యే ఉన్నప్పటికి, తమ సమస్య ఎవ్వరికి చెప్పాలో అర్థం కాని స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణం చేత మండలాలలో కాంగ్రెస్ నేతలు వర్గాలుగా చీలి, చివరికి తమ పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనులు చేసే పరిస్థితి కనపడుతుంది. ఫీల్డ్ స్థాయిలో మార్పు చేర్పులను గమనిస్తూ, వెంటనే వాటిని పురిటిలోనే అరికట్టే సమర్థత కలిగిన వ్యక్తులు ఆయన వెంట లేకపోవడం, ఎవరికి వారే గుంపు రాజకీయాలు చెయ్యడంతో, ప్రస్తుతం అసలు వాస్తవాలు రాజన్నకు చేరడం లేదనే చెప్పుకోవాలి. ఈ సమన్వయ లోపం కారణంగా, నాయకుల మధ్య గొడవలు పెరగుతూ, పార్టీ విచ్చిన్నానికి దారి తీస్తుంది. కోమటిరెడ్డి వద్ద అన్నీ తానై ఉన్న సతీష్ రెడ్డి లేని లోటు, కనిపిస్తుందని కార్యకర్తలే కాకుండా ప్రతిపక్ష నేతలు కూడా బహిరంగానే చర్చించుకుంటున్నారు. మంత్రిగా పదోన్నతి పొందనున్న రాజన్న, ఇటు కార్యకర్తలను, అటు అభివృద్ధి పనులను ఎలా సమన్వయం చేస్తూ ముందుకు సాగుతారో వేచి చూడాలి.




# మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం రద్దు

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 31 (క్రైమ్ మిర్రర్):** మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశాన్ని నూతన డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ కమిటీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. నూతన జిల్లా కార్యవర్గ కమిటీ ఏర్పాటు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, అర్హతలున్న నాయకులతో త్వరలోనే కొత్త కమిటీని ప్రకటిస్తామని తెలిపారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ కమిటీని బలోపేతం చేస్తున్నామని చెప్పారు. 2029 పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా జిల్లా కాంగ్రెస్ శక్తివంచన లేకుండా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ జనరల్ సెక్రెటరీ రహమతుల్లా హుస్సేన్ హాజరై మాట్లాడుతూ, కార్యకర్తల సామర్థ్యాన్ని బట్టి పార్టీ పదవులు కేటాయిస్తామని తెలిపారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమిత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన దూదిమెట్ల శివ యాదవ్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర డైరీ కార్పోరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని చిట్యాల కు చెందిన సీనియర్ ఉద్యమ నాయకుడు దుది మెట్ల శివ అమిత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## ఘనంగా అమిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**౨- పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల లో పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో ఘనంగా గుత్తా అమిత్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు. చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడు తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి గారు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని, జీవితంలో ఉన్నతమైన పదవి ఆశించాలని నార్కట్ పల్లి శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చిట్యాల మండల కేంద్రంలో ప్రభుత్వాసుపత్రిలో గుత్తా అమిత్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమంలో ఉరుమడ్ల గ్రామపంచాయతీ వార్డు సభ్యులు జన్నపాల శ్రీను పాల్గొని పండ్ల పంపిణీ చేశారు. ప్రత్యేక పూజ కార్యక్రమంలో గురుస్వామి బెల్లి వెంకటేశ్వర్లు , పండ్ల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్స్, మరియు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు

**సమాచార హక్కు రక్షణ చట్టం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దబ్బటి శేఖర్**



**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 31(క్రైమ్ మిర్రర్):** సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ 2025 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2026 జనవరి 1 నూతన సంవత్సరం స్వాగతం పలుకుతున్న సందర్భంగా అధికారులకు , పాత్రికేయులకు , పోలీసులకు , వృద్ధులకు, మహిళలకు , యువకులకు , జిల్లా ప్రజలకి , రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు ప్రతి ఒక్కరికి ప్రతికా ముఖంగా తెలియజేస్తున్నాను

# రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి



-మాజీ ఎంపీ,బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్



**చౌటుప్పల్.డిసెంబర్ 31. క్రైమ్ మిర్రర్ :** రానున్న మున్సిపల్ ఎన్నికలలో అన్ని వార్డులలో బీజేపీ జెండా ఎగురవేయాలని మాజీ ఎంపీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ తెలిపారు.బుధవారం భారతీయ జనతా పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కదారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలోని హోటల్ 09లో త్వరలో జరగబోవు చౌటుప్పల మున్సిపాలిటీ ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ డాక్టర్ బూర నరసయ్య గౌడ్ హాజరై మాట్లాడుతూ.. చౌటుప్పల్ మున్సిపాలిటీ లో గల 20 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవాలని మాజీ ఎంపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పిలుపునిచ్చారు . కాంగ్రెస్ పార్టీ అమలు గాని ఆరు గ్యారంటీల హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసినటువంటి కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని ప్రజలను కోరారు.అనంతరం మున్సిపల్ అధ్యక్షురాలు కదారి కల్పన ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ... చౌటుప్పల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పాలన మీద బీజేపీ పార్టీ ఎన్నో పోరాటాలు చేసి స్థానిక ఎమ్మార్వో, ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్ లకు అక్రమ కట్టడాలు,మురికి కాలువల మీద వినతి పత్రాలు ఇచ్చిన చరిత్ర బిజెపి పార్టీకి ఉందన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ, ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు కండువాలు మార్చి ప్రజలను మోసం చేసారని,కావున రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ కౌన్సిలర్లను గెలిపించుకొని చౌటుప్పల్ గడ్డమీద బీజేపీ జెండా ఎగురవేయాలని జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ తెలిపారు. అనంతరం బీజేపీ పార్టీ గ్రామ సర్పంచులను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్,పోలోజు శ్రీధర్ బాబు, కంచర్ల గోవర్ధన్ రెడ్డి,ఆలే చిరంజీవి, మందొల్లగూడెం సర్పంచ్ తంగళ్ళ వెంకటేశం,రెడ్డి భావి సర్పంచ్ నందగిరి వెంకటేశం గౌడ్,కాట్రేవ్ సర్పంచ్ బోయ మహేంద్ర మని, గుజ్జుల సురేందర్ రెడ్డి,మునగాల తిరుపతిరెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్,ఉబ్బు బిక్షపతి, ఉడుగు యాదయ్య గౌడ్, బత్తుల జంగయ్య గౌడ్, కదారి ఐలయ్య యాదవ్, చికురి ప్రభాకర్, బూత్అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంచి చేసే వారికే ప్రజలు పట్టం కట్టాలి

**చండూరు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు**

**బిజెపి సీనియర్ నేత సోమ నర్సింహా**



**చండూరు, క్రైమ్ మిర్రర్:** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు మంచి చేసే వారికి పార్టీలు చూడకుండా ప్రజలు పట్టం కట్టాలని బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ సెన్సార్ బోర్డు సభ్యుడు, బిజెపి సీనియర్ నేత సోమ నర్సింహా ఆకాంక్షించారు. ఆయన చండూరు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడారు. ప్రజలు ఆలోచించి ప్రజాహితం కోరే వ్యక్తులకు అవకాశం ఇవ్వాలని కోరారు.ఎవరు తాహిళాలు ఇచ్చినా తీసుకోండి కానీ ఓటు వేసేటప్పుడు మాత్రం ఆలోచించి వేయాలని కోరారు. కొత్తవారికి అవకాశం కల్పించాలన్నారు.ప్రజలు ఇచ్చే తీర్పు కొత్త తరానికి నాంది పలకాలన్నారు.చండూరులో ఇంటిగ్రేటెడ్ స్కూలు, కళాశాల రావాల్సిన అవసరం ఉందన్నారు. యువత డ్రగ్స్ కు అలవాటు పడవద్దు అని కోరారు. యువకులు సన్మానంలో పయనించాలని కోరారు. డ్రగ్స్ పైన పోలీసులు ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఉందన్నారు.

# వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగామారగోని శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం రోజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఒండోసారి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన మారగోని శ్రీనివాస్ గౌడ్ వలిగొండ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా మారగోని శ్రీనివాస్ గౌడ్ ప్రజా అక్షరం ఉపాధ్యక్షులుగా కూచిమళ్ళ నాగేష్ నిజం చెపుతాం,గౌరవ సలహాదారులుగా బల్లూరి వెంకటరెడ్డి క్రైమ్ మిర్రర్,ప్రధాన కార్యదర్శిగా రెబ్బ కుమార్ స్వామి సాక్షి డిజిటల్,కార్యదర్శిగా నీలం నరేందర్ కలం నిఘా,కోశాధికారిగా కందుల నరసింహ (పోలీసు నరసింహ) తొలి వార్త,మీడియా కన్వీనర్ గా మార్క భగవంత్ గౌడ్ ఆదాబ్ హైదరాబాద్,మీడియా కో- కన్వీనర్ గా దేశ బోయిన కృష్ణ?స్వామి ప్రజా ప్రతిభ లు ఏకగ్రీవంగాఎన్నుకోబడినారు. వలిగొండ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా బొడిగె సుదర్శన్ ప్రజా పక్షం,వీసం రాజు చంద్ర న్యూస్,సంగిశెట్టి విజయ్ కుమార్ వార్తా వేదిక సూర్య,దంతూరి లక్ష్మయ్య తెలంగాణ గళం,దంతూరి నరేష్ కుమార్ ఉదయ అక్షరం తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

**చౌటుప్పల్. డిసెంబర్ 31. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండలం, దండు మల్కాపూర్ గ్రామశాఖ నూతన కార్యవర్గమును బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుక్క రవీందర్,ప్రధాన కార్యదర్శిగా పక్కీరు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గుండ్ల శేఖర్,మీర్ జాంగీర్, కోశాధికారిగా బోయిన రాము యాదవ్,సోషల్ మీడియా ఇంచార్జ్ లుగా చందుపట్ల సాయి నేత, మహంకాళి పృథ్వి కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా తింక లింగస్వామి,కార్యవర్గ సభ్యులుగా సిలివేరు బిక్షపతి, మంత్రి శశిధర్, జొన్నగంటి సూర్యం, ఈదుదుల వంశీ,ఎండీ గాలబ్ లను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుక్క రవీందర్ మాట్లాడుతూ... తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మాజీ జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మల్కాపూర్ గ్రామ ఉప సర్పంచ్ మీసాల నర్సింహా, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు





**చౌటుప్పల్. డిసెంబర్ 31. క్రైమ్ మిర్రర్ :** 2026 ఆంగ్ల నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని ఆశిస్తూ చౌటుప్పల్ పోలీస్ శాఖ తరఫున చౌటుప్పల్ సీఐ జీ మన్మధ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని, కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో ప్రతి కుటుంబంలో ఆనందాలు, అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని సుఖశాంతులతో జీవించాలని వారు ఆకాంక్షిస్తూ ప్రజలకు, సహోద్యోగులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉప సర్పంచ్ను ఘనంగా సన్మానించిన పూర్వపు విద్యార్థులు

**క్రైమ్ మిర్రర్ మద్దూర్ ప్రతినిధి:** నారాయణపేట జిల్లా గుండుమల్ మండల గ్రామ పంచాయతీకి నూతనంగా ఎన్నుకోబడిన ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డిని ఆయన తోటి మిత్రులు పూర్వపు విద్యార్థులు ఆయన స్వగృహంలో ఆయనను సన్మానించారు చిన్న వయసులో ఉపసర్పంచ్గా ఎన్నికైనందుకు వారి సంతోషాన్ని ఈ రకంగా పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మిత్రులు పాల్గొన్నారు.



## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు



**చౌటుప్పల్. డిసెంబర్ 31. క్రైమ్ మిర్రర్ :** 2026 ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం సందరేగా మునుగోడు, చౌటుప్పల్ మున్సిపల్, మండల, గ్రామ ప్రజలకు, అధికారులకు, నాయకులకు, కార్మికులకు, కర్షకులకు, వ్యాపారస్తులకు, విద్యార్థులకు, విద్య,వైద్య, న్యాయ రంగంలోని నిపుణులకు, మిత్రులకు చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. ఈ 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని, కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో ప్రతి కుటుంబంలో ఆనందాలు, అభివ ృద్ధి కాంతులు వెల్లివిరియాలని సుఖశాంతులతో జీవించాలని వారు ఆకాంక్షింస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు .

## గ్రామ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**



**సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 31. క్రైమ్ మిర్రర్ :** 2026 ఆంగ్ల నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని ఆశిస్తూ సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. ఈ 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని, కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో ప్రతి కుటుంబంలో ఆనందాలు, అభివ ృద్ధి కాంతులు వెల్లివిరియాలని సుఖశాంతులతో జీవించాలని వారు ఆకాంక్షింస్తూ ప్రజలకు, మిత్రులకు,శ్రేయోభిలాషులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**-మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్**

**చౌటుప్పల్. డిసెంబర్ 31. క్రైమ్ మిర్రర్ :** 2026 ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం సందరరేగా మునుగోడు,చౌటుప్పల్ మున్సిపల్,వ ండల, గ్రామ ప్రజలకు,అధికారులకు, నాయకులకు, కార్మికులకు, కర్షకులకు, వ్యాపారస్తులకు, విద్యార్థులకు, విద్య,వైద్య, న్యాయ రంగంలోని నిపుణులకు, మిత్రులకు చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. ఈ 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని, కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో ప్రతి కుటుంబంలో ఆనందాలు, అభివ ృద్ధి కాంతులు వెల్లివిరియాలని సుఖశాంతులతో జీవించాలని వారు ఆకాంక్షింస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు .

# అసెంబ్లీ సమావేశాలలో బస్వాపురం ప్రాజెక్టు పూర్తికి రూ. 500 కోట్లు కేటాయించాలి

**ఎ నిర్వాసితులకు పూర్తి స్థాయి నష్టపరిహారం చెల్లించాలి**

**ఎ ప్రాజెక్టు పూర్తి చేసి మూసీ నీళ్లకు బదులుగా గోదావరి జలాలు అందించాలి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్**

**భువనగిరి, డిసెంబర్ 31(క్రైమ్ మిర్రర్):** అసెంబ్లీ సమావేశాల్లో బస్వాపురం ప్రాజెక్టు 500 కోట్ల రూపాయలు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని, ముంపుకు గురైన గ్రామాలకు, నిర్వాసితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించి పునరావాసం కల్పించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. మూసీ మురికి నీళ్లతో బాధపడుతున్న ఈ ప్రాంత రైతాంగానికి ప్రాజెక్టు పూర్తి చేసి గోదావరి జలాలు అందించాలని సూచించారు. బుధవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో సిపిఎం మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని 10 మండలాలకు సాగు, త్రాగు నీటికి కీలకంగా ఉపయోగపడే బస్వాపురం ప్రాజెక్టు 90 శాతం పైగా నిర్మాణం పూర్తయిన నేటికి ముంపు గ్రామాలకు, నిర్వాసితులకు పూర్తిస్థాయి నష్టపరిహారం ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వము 90 శాతం ప్రాజెక్టును పూర్తి చేసిన ఈ ప్రభుత్వము మిగిలిన 10 శాతానికి డబ్బులు కేటాయించక పోవడం చాలా దారణమని అన్నారు . అధికారం చేపట్టిన వెంటనే ప్రాజెక్టును చేస్తామని చెప్పిన స్థానిక శాసనసభ్యులు, ముఖ్యమంత్రి హామీ ఏమైందని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం 500 కోట్ల రూపాయలు కేటాయించి




ప్రాజెక్టును పూర్తి చేయాలని అన్నారు. ముంపు గ్రామాలైన లప్పనాయక్ తండ, చౌక్ల తండాకు కేటాయించిన పాట్లను (ఇంటి స్థలాలను) ఆలేరు శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. బస్వాపురం ప్రాజెక్టు పూర్తయితే జిల్లాలోని 10 మండలాల్లో వేలాది ఎకరాల భూములకు సాగునీరు అందుతుందని, మూసీ విష జలాలతో రైతాంగాన్నికి విముక్తి కలుగుతుందని, వ్యవసాయ కూలీలకు ఉపాధి దొరుకుతుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రాజెక్టు పూర్తి కోసం తక్షణం స్పందించాలని లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన, పోరాటాలు నిర్వహించి నిర్వాసితులతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని నర్సింహ హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, అన్నంపట్ల క ృష?, కొండ అశోక్, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, పాండాల మైసయ్య, మోటె ఎల్లయ్య, కొండపురం యాదగిరి, కళ్లెం లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## చలి దుస్తులు పంపిణీ చేసిన ఆర్యన్

**చండూరు, క్రైమ్ మిర్రర్:** తుమ్మలపల్లి గ్రామంలో సేవా కార్యక్రమం లో భాగంగా చలికాలన్ని ద ృష్టిలో పెట్టుకొని, గ్రామంలో ఉన్నటువంటి మహిళలకు చలి దుస్తుల పంపిణీ కార్యక్రమాలను చేపడుతున్నటువంటి తుమ్మలపల్లి 3వ వార్డు మెంబర్ యువ నాయకుడు సల్వాది ఆర్యన్. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పినట్టుగా ఈ చలి దుస్తులే కాకుండా తుమ్మలపల్లి గ్రామంలో ఇకముందు కూడా చాలా కార్యక్రమాలను చేపడుతానని పేర్కొన్నారు ఊరి అభివ ృద్ధి కోసం తన వంతు క ృషి చేస్తూనే ఉంటానని తెలిపారు. ఆయన వెంట కాశమల్ల అనిల్ తదితరులు ఉన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామానికి చెందిన గొడుగు వెంకటేశ్వర్లు ఆనారోగ్యంతో మరణించడం జరిగింది. చాలా నిరుపేద కుటుంబం కనీసం ఉండడానికి ఇల్లు కూడా లేదు అని సమాచారం తెలిసిన వెంటనే ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5,000/ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బుగ్గ మల్లేశ్ గ్రామ నాయకులు, మాజీ ఎంపీటీసీ బండారుఎల్లయ్య,కొలను రాంరెడ్డి,ఆలేటి కొండల్,మన్నెం వెంకట్ రెడ్డి,వడ్డేమాన్ శ్రీనివాస్,దొడ్డి మురళి, ఏ జే ఆర్ ఫౌండేషన్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన

**సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి -లింగస్వామి**

**నారాయణపురం, డిసెంబర్ 31(క్రైమ్ మిర్రర్):** ఋయాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఉప్పరగొని అంజయ్య మంగళవారం సాయంత్రం అనారోగ్యంతో మ ృతి చెందాడు. వారి మరణ వార్త తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను 5000 రూపాయలు ఆర్థిక సహాయంగా పంపించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి.ఈ ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి మ ృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందు గుల బాలక ృష?, జక్కిడి బాల్రెడ్డి, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డ్ మెంబర్ చింతల శైలజ సత్యనారాయణ, అందే యాదయ్య యాదవ్, ఉప్పరగొని యాదయ్య, బోయ శంకరయ్య, ఉప్పల నాగరాజు, రాచకొండ రమేష్ బాబు, ఉప్పల క ృష?, ఉప్పరగొని సంజీవ, చిలువేరు క ృష?, భూపతి బలరాం, దుర్గం గోపాల్, దుర్గం వెంకటయ్య, వెంకటయ్య సేటు, నేనావత్ లక్ష్మణ్, రేవనపల్లి గోపాల్, బొమ్మరు గొని రవి, ఎర్రోళ్ల ముత్తయ్య, ఉప్పరగొని వెంకటయ్య, కార్యకర్తలు,గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## సర్వేల్ గ్రామ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- సర్పంచ్ చందన రాజు**

**సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 31. (క్రైమ్ మిర్రర్) :** 2026 ఆంగ్ల నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని ఆశిస్తూ సర్వేల్ గ్రామ సర్పంచ్ చందన రాజు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని, కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో ప్రతి కుటుంబంలో ఆనందాలు, అభివ ృద్ధి కాంతులు వెల్లివిరియాలని సుఖశాంతులతో జీవించాలని వారు ఆకాంక్షిస్తూ ప్రజలకు, మిత్రులకు,శ్రేయోభిలాషులకు 2026 నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు.



# కాంగ్రెస్ వైఫల్యాలే బిజెపి విజయానికి బాటలు: రఘునాథ్

**మంచిర్యాల, డిసెంబర్ 31 (క్రైమ్ మిర్రర్):** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఎప్పుడైనా బీజేపీ విజయమేనని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల నేపథ్యంలో బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు, కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ సమస్యలతో సతమతమవుతోందని విమర్శించారు. కార్పొరేషన్‌గా ఏర్పడిన నాటినుంచి శాశ్వత డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయకపోవడంతో వార్డులన్నింటిలో చెత్త పేరుకుపోయిందన్నారు. వరద ముంపు ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారాలు చూపడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో ప్రజలు తీవ్ర అసంత ృప్తిలో ఉన్నారని పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మంచిర్యాల కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకోవడం ఖాయమని స్పష్టం చేశారు.దఈ సమావేశంలో గాజుల ముఖేష్ గౌడ్,



అమిరిశెట్టి రాజ్‌కుమార్, సత్రం రమేష్, కుర్రె చక్రవర్తి, రంగ శ్రీశైలం, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల క ృష?మూర్తి, మోటపలుకుల తిరుపతి, బియ్యాల సతీష్ రావు, జోగుల శ్రీదేవి, పబ్బతినేని కమలాకర్ రావు, ఆకుల అశోక్ వర్ధన్, బొడ్డు రఘునందన్, వైద్య శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యాద్రి పరిసర ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి నిత్యం వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి వేలాదిగా భక్తులు స్వామి వారి దర్శనార్థం వస్తూ ఉంటారు.స్థానిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మత్స్యాద్రి ఘాట్ రోడ్డును తన సొంత నిధులతో పూర్తి చేయించి భక్తులకు అందుబాటులో తెచ్చిన ఘనత అనంతరెడ్డి కే దక్కుతుందని ఈ సందర్భంగా ప్రజలు అనంతరెడ్డికి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వాకిటి అనంతరెడ్డి అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 31 (క్రైమ్ మిర్రర్):**

గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంస్థాన్ నారాయణపురం మండల పల్లాగట్టు తండా సర్పంచ్ విజయేందర్ నాయక్ అన్నారు. పారిశుద్ధ వారోత్సవాల్లో భాగంగా గ్రామంలోని డ్రైనేజీ మురుగు కాలువలను రోడ్లకు ఇరువైపులు ఉన్న చెత్తను తొలగించి శుభ్రం చేశారు. అనంతరం గ్రామ ప్రజలకు పారిశుద్ధంపై అవగాహన కల్పించారు. గ్రామ అభివ ృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు ధర్మ ,వార్డ్ మెంబర్ లు రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య వారోత్సవాలు

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 31(క్రైమ్ మిర్రర్):** గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని

సంస్థాన్ నారాయణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అన్నారు. పారిశుద్ధ వారోత్సవాలలో భాగంగా గ్రామంలో పలు వార్డులలో డ్రైనేజీలను శుభ్రం చేయిస్తూ,రోడ్డు విధుల్లో ఉన్నటువంటి పిచ్చి మొక్కలను తీయిస్తూ,అవసరమైన చోట బ్లీచింగ్, ఫాగింగ్, చేయించారు. ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి ,పంచాయతీ సెక్రెటరీ మెరుగు సత్యం ,వార్డు నెంబర్లు సూర పెల్లి వెంకటేశం,పందుల యాదగిరి,కట్ల వనజ,పట్నం బాలక ృష? ,బల్గురి శివ ,చింతల శైలజ , సింగపంగ ప్రశాంతి,నీళ్ల అనిత,చిలివేరు రమాదేవి,మెగావత్ రఘు,సింగం బిక్షపతి ,గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

-ధర్మోజి గూడెం గ్రామ సర్పంచ్ జువ్వి నరసింహ



**చౌటుప్పల్.డిసెంబర్ 31. క్రైమ్ మిర్రర్ :** 2026 ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా ధర్మోజి గూడెం గ్రామ ప్రజలకు,చౌటుప్పల్ మున్సిపల్,మండల ప్రజలకు ,అధికారులకు, నాయకులకు,కార్మికులకు, కర్షకులకు, వ్యాపారస్తులకు, విద్యార్థులకు, విద్య,వైద్య, న్యాయ రంగంలోని నిపుణులకు, కళాకారులకు,మిత్రులకు ధర్మోజి గూడెం గ్రామ సర్పంచ్ జువ్వి నరసింహ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని, కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో ప్రతి కుటుంబంలో ఆనందాలు, అభివ ృద్ధి కాంతులు వెల్లివిరియాలని సుఖశాంతులతో జీవించాలని వారు ఆకాంక్షిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

-తెలియజేసిన డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరుర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి జిల్లా ప్రజలందరికీ, రాజకీయ నాయకులకు వ్యాపారస్తులకు విద్యార్థులకు ఉద్యోగస్తులకు కార్మికులకు కర్షకులకు మీడియా మిత్రులందరికీ ఆంగ్ల సంవత్సరం 2026 నూతన శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే నూతన సంవత్సరం మీ ఇంటిల్లిపాదిని ఆయురారోగ్యాలతో ఆర్థిక వ ృద్ధితో,కొత్త ఆశలు కొత్త లక్ష్యాలతో మీ కలలను సహకారం చేసుకోవాలని,ప్రజలందరికీ అంతా మంచి జరగాలని మా మనసూర్తిగా కోరుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# లయన్స్ క్లబ్ చే ఉచిత ఆరోగ్య పరీక్షలు

**చౌటుప్పల్.డిసెంబర్ 31. క్రైమ్ మిర్రర్:** లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో ఉచిత బిపి, షుగర్, పరీక్షలను నిర్వహించారు. బుధవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బంగారిగడ్డ మసీదు పరిధిలో ప్రజలకు ఉచిత బిపి ,షుగర్, పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షులు తిరందాస్ జగన్నాథ్ మాట్లాడుతూ... ప్రజలు ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆరోగ్యాన్ని పట్టించుకోక చాలామంది పేదలు అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలందరినీ ఆరోగ్య సమస్యల నుండి బయటపడడానికి సూచనలు, సలహాలు ఇస్తున్నామని అన్నారు. అదేవిధంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వలిగొండ రోడ్డులోని ఉచిత కంటి ఆసుపత్రి ద్వారా ప్రతి ఆదివారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తిరందాసు జగన్, సెక్రెటరీ అత్తర్ పాషా, ట్రెజర్ మంగయ్య, లైన్ సభ్యులు కాసుల వెంకటేశం, వేముల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ లో ఎస్ఎఫ్ఐ ఆవిరావ దినోత్సవాలు

-చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి...

-ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు దాసరి ప్రకాష్

-సహాయ కార్యదర్శి సాతిరి మనోజ్ కుమార్




**చౌటుప్పల్.డిసెంబర్ 31. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ 56వ ఆవిరావ దినోత్సవంను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దాసరి ప్రకాష్ మాట్లాడుతూ..చౌటుప్పల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత 20 సంవత్సరాల నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక పేద,మధ్య తరగతి విద్యార్థులు చదువుకు దూరమై కూలి నాలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు చెప్పినా నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి నేటికి నెరవేర్చకపోవడం సిగ్గుచేటన్నారు. 2016లో సీఎం కేసీఆర్ కాన్వయకు అడ్డుపైన 21 మంది పైన పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని అన్నారు.తక్షణమే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి పేద మద్దతు తరగతి విద్యార్థులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల రానున్న రోజులలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు, ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శ్రావణ్ రెడ్డి,నాయకులు బండారి సందీప్,విక్రమ్, నాసిర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మ గౌరవాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి : జిల్లాకలెక్టర్



**మంచిర్యాల డిసెంబర్ 31 క్రైమ్ మిర్రర్):** మహిళల ఆత్మగౌరాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం క ృషి చేస్తుందని,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం, మంచిర్యాల పట్టణంలోని పద్మనాయక కళ్యాణమండపంలో నిర్వహించిన కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర అభివ ృద్ధి, ప్రజల సంక్షేమం, మహిళల ఆత్మగౌరవం పెంపొందించే విధంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. పేదింటి ఆడపిల్లల పెళ్లికి ప్రభుత్వం కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ ద్వారా నగదు అందజేస్తోందని, మంచిర్యాల మండలానికి చెందిన 95 మంది, హాజీపూర్ మండలానికి చెందిన 43 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మహిళల ఆర్థిక అభివ ృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఇందిరా మహిళా శక్తి పథకం, మహాలక్ష్మి పథకం, గ ృహ జ్యోతి పథకం, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, హాజీపూర్ మండల తహసిల్దార్లు రఫతుల్లా, శ్రీనివాస్ రావు, దేశ్ పాండే సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి క్లబ్ క్యాలండర్ ఆవిష్కరణ

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో వాసవి క్లబ్ కే సి జి యఫ్ కల్వకుర్తి, వాసవి వనిత క్లబ్ కల్వకుర్తి 2026 నూతన సంవత్సర క్యాలండర్ ను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్ శ్రీ జూలూరి రమేష్ బాబు అధ్యక్షతన ఆవిష్కరించారు. నూతన సంవత్సరంలో క్లబ్ సేవలను మరింత మరింత విస్త ృతంగా అందించేలాగా క ృషి చేస్తామని అభిప్రాయపడ్డారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ సెక్రటరీ కల్వ హరిక ృష్?, క్యాబినెట్ ట్రెజరర్ చిదిరె శ్రీనివాసులు, డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ కలిమిచర్ల గోపాల్, డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ చిగుళ్లపల్లి శ్రీధర్, క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ గుగ్గిళ్ళ శంకర్, జోన్ చైర్మన్ బాదం రాఘవేందర్, దాచేపల్లి మనోహర్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. 2026 సంవత్సరానికి నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు బాదం హరీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి



అనంతరం రమేష్ బాబుచే క్యాలండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ గోవిందు సంతోష్ కోశాధికారి మాచిపెద్ది రవికుమార్ వనిత క్లబ్ అధ్యక్షురాలు బాదం సాయి లక్ష్మి, ప్రధాన కార్యదర్శి గోవిందు మౌనిక, కోశాధికారి మాచిపెద్ది కల్పన, ఆర్యవైశ్య సంఘం కల్వకుర్తి మండల అధ్యక్షులు గంధం కిరణ్ ప్రసాద్, అవోప అధ్యక్షులు కలిమిచర్ల రాఘవేందర్, కల్వ రమేష్, పిఎస్ఎన్ గుప్తా, గుబ్బ కిషన్, గుబ్బ ప్రభాకర్ మరియు వాసవి క్లబ్ వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# కడ్తాల్ మహేశ్వర మహా పిరమిడ్‌లో...



విజయవంతంగా ముగిసిన పత్రీజీ ధ్యాన మహాయాగం

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(కడ్తాల్) : రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కైలాసపురిలోని మహేశ్వర మహాపిరమిడ్ లో నిర్వహించిన పత్రీజీ ధ్యాన మహాయాగం బుధవారం ఘనంగా ముగిసింది. డిసెంబర్ 21 నుంచి 31 వరకు అంగరంగ వైభవంగా జరిగిన పత్రీజీ ధ్యాన మహాయాగం ముగింపు సంబరాల్లో పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూమెంట్ సహవ్యవస్థాపకురాలు స్వర?మాల పత్రీ, ది పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయభాస్కర రెడ్డి, బ్రహ్మర్షి పత్రీజీ కూతరు పరిణిత పత్రీ, ట్రస్ట్ సభ్యులు, సీనియర్ పిరమిడ్ మాస్టర్లు పాల్గొని జ్ఞాన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా స్వర?మాల పత్రీ అమ్మ మాట్లాడుతూ ట్రస్ట్ సభ్యులు ఎంతో కృషి చేసి ధ్యానమహాయాగం అత్యంత అద్భుతంగా నిర్వహించారని కొనియాడారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని చేయడం అంత సులువు కాదని, ఎంతో నిబద్ధతతో, ఎంతో కృషి చేయడం వల్లనే ఇంత గొప్పగా విజయవంతం అయ్యిందని ప్రశంసించారు. అనంతరం ది పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పత్రీజీ ధ్యానమహాయాగం అత్యంత అద్భుతంగా, ఎంతో ప్రశాంతంగా జరిగిందన్నారు.



బ్రహ్మర్షి పత్రీజీ చైతన్యంతోనే ఇది సాధ్యమైందన్నారు. 2026 లో కొత్త ప్రణాళిక రూపొందించి ముందుకు సాగుతామని చెప్పారు. 2026 సంవత్సరాన్ని పత్రీజీ మౌన ధ్యాన మహాయాగంగా నామకరణ చేస్తున్నట్లు చెప్పారు. ట్రస్ట్ సభ్యులు సేత్ బాలక ృష? మాట్లాడుతూ.. ఇంత ప్రశాంతంగా పత్రీజీ ధ్యాన మహాయాగం జరగడం ఒక అద్భుతమన్నారు. మిగతా యాగాలకు కూడా అందరూ ఇదేవిధంగా సహకరించాలని కోరారు. బ్రహ్మణరత్న మారం శివప్రసాద్ మాట్లాడుతూ పీఎస్ఎస్ఎం ఇంతింతై వటుండితై అన్నట్లుగా ఎదిగి ప్రపంచవ్యాప్తంగా విస్తరించిందని తెలిపారు, ఈ ఏడాది పత్రీజీ ధ్యాన మహాయాగం ఎంతో సులువుగా, ప్రశాంతంగా అద్భుతంగా జరిగిందన్నారు. అనంతరం మాట్లాడిన ఇతర ట్రస్ట్ సభ్యులు పత్రీజీ ధ్యాన మహాయాగం ఇంత అద్భుతంగా విజయవంతం కావడానికి ప్రతి పిరమిడ్ మాస్టర్ ఎంతో సహాయసహకారాలు అందించారని వారందరికీ ధన్యవాదాలు తెలియజేసారు. ఆతర్వాత స్వర?మాల పత్రీ అమ్మ కేక్ కట్ చేసి ముగింపు వేడుకల సంబరాలు జరుపుకొని కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు.



## గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తా:

సర్పంచ్ సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి

నూతనకల్ ( క్రైమ్ మిర్రర్): గ్రామ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చి అభివృద్ధి పథంలో నడిపిస్తానని పెదనెమిల గ్రామ సర్పంచ్ సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి అన్నారు.బుధవారం వారు మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, సమృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఐక్యత, సమగ్ర అభివృద్ధితో ముందుకు సాగుదామని పిలుపునిస్తూ, ప్రతి గ్రామవాసి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ సర్పంచ్ లావణ్య మధుసూదన్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాధిత కుటుంబాలకు రాధాకృష? చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం

అధైర్య పడొద్దు పేదలకు అండగా ఉంటా...

-రాధాకృష? చారిటబుల్ చైర్మన్ దశరథ్ నాయక్

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి : కడ్తాల్ మండలంలోని రావిచెడు గ్రామంలో కుమ్మరి విజయ, సాలార్పూర్ గ్రామంలో నేనావత్ కిశని రాత్రి మృతి చెందారు వారి మృత దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు రెండు కుటుంబాలకు పరామర్శించి తన ట్రస్టు ద్వారా 5000 రూపాయల చొప్పున రెండు కుటుంబాలకు 10 వేల రూపాయలు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష? మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ అందించారు వారి కుటుంబాన్ని పరామర్శించి కడ్తాల్ మండలంలో పేదలకు తమ ట్రస్టు అండగా ఉంటుందని మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది సాలార్పూర్ సర్పంచ్ ప్రియా రమేష్ నాయక్ నేనావత్ కిషని కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్ ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీపీ సువాలీ పంతు ఎంపిటిసి యాదయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు రమేష్ వార్డు సభ్యులు మల్లేష్ పవన్ సువాలి రాములు సరిత పాండు నాయకులు బాలకృష? బాబా రమేష్ లింగం దాస్య పాండు గోపాల్ భీమా తార్య రామచంద్ర రవికుమార్ శేఖర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మహమ్మద్ వాజిద్ అంత్యక్రియలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 31(క్రైమ్ మిర్రర్) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు డాక్టర్ హామిద్ సబ్ చిన్న కుమారుడు మహమ్మద్ వాజిద్ గుండెపోటుతో మృతి చెందాడు. హైదరాబాదులో వారి అంత్యక్రియలో పాల్గొని వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో మహమ్మద్ హలీం, ఫయాజ్ అలీకాన్, అబ్దుల్ బారి, సోహెల్, ముజాహిద్, గఫార్, టిఆర్ఎస్ నాయకులు నీళ్లలింగస్వామి, రాస మల్ల యాదగిరి, ముస్తఫా ఖాన్, హమన్, ఫెరోజ్, అజీమ్, హర్షద్, ఇమ్రాన్, ఇరాన్, నజీబ్, వాజిద్, తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సరంలో విజయాలు సాధించాలి

చిట్యాల క్రైమ్ మిర్రర్: 2026 నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ సంబురాలు జరుపుకుంటున్న విద్యార్థులు ఈ సంవత్సరంలో విజయాలు సాధించాలని నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని అక్షర పాఠశాల వ్యవహర్త పెద్ది నరేందర్ అన్నారు. బుధవారం రోజున పాఠశాలలో ముందస్తు ఆంగ్ల నూతన సంవత్సర సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు మార్చిలో జరిగే వార్షిక పరీక్షలలో ఉత్తమమైన మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాక్షించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు కేకులను కట్ చేశారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల సిబ్బంది పెద్ది పద్మ, నమ్ముల ఆనందకుమార్, షేక్ షమీం, స్వాతి, ఎస్ జ్యోతి, రమాదేవి, ధనలక్ష్మి, జుబేదా, మాధవి, మౌనిక, కీర్తి, సంపూర?, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# గెలుపొందిన కాంగ్రెస్ నాయకులు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి:జక్కిడి శివ చరణ్ రెడ్డి



**నల్లగొండ క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** గ్రామస్థాయిలో కాంగ్రెస్ ను మరింత పటిష్టం చేయడానికి యువజన కాంగ్రెస్ కార్యకర్తలంతా కృషి చేయాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి అన్నారు.నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని మనోరమ హోటల్‌లో యువజన కాంగ్రెస్ జిల్లా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం మరియు గ్రామపంచాయితీ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ తరపున పోటీ చేసిన అభ్యర్థులకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.జక్కిడి శివ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో యువజన కాంగ్రెస్ క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు.గ్రామ సర్పంచిగా గెలుపొందిన యువజన కాంగ్రెస్ నాయకులు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు.నామినేటెడ్ పోస్టులలో యువజన కాంగ్రెస్ కు సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నాడని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం యువజన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన కాంగ్రెస్ కార్యదర్శి %ం% తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ కె.ఆర్.భవ్య,ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు %ం% నల్లగొండ జిల్లా ఇంచార్జులు దుబ్బాక చంద్రిక,పాలడుగు నాగార్జున, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పెద్దగోని మౌనిక, రాష్ట్ర కార్యదర్శి కొర్ర గౌతమి,నల్లగొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మామిడి కార్తీక్, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు అబ్బనబోయిన రామకృష్ణ, నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏనుగు రఘుమా రెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు మల్రెడ్డి భానుచందర్ రెడ్డి, మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడు అజహరుద్దీన్, దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు,జిల్లాలోని అన్ని మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంథని అంబేద్కర్ చౌక్‌లో కాంగ్రెస్ నిరసన



**ఎద్దపల్లిజిల్లామంథని, క్రైమ్ మిర్రర్.డిసెంబర్ 31: న్యూస్:** మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌక్ కేంద్రంగా కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన ప్రెస్‌మీట్ రాజకీయ వాతావరణాన్ని కుదిపేసింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర అసంత ృప్తిని వ్యక్తం చేశాయి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులపై మరియు వారి కుటుంబ సభ్యులపై వ్యక్తిగత విమర్శలు చేయడం ప్రజాస్వామ్య పరంపరకు విరుద్ధమని స్పష్టం చేశారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ప్రజల్లో అయోమయం, అనవసర ఉద్రిక్తతలకు దారితీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ సంస్క ృతి గౌరవం, సహనం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణనే ప్రాతిపదికగా ముందుకు సాగుతుందని నేతలు స్పష్టం చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం స్ఫూర్తిగా, అవమానకర పదాలు, వ్యక్తిగత దూషణలకు రాజకీయాల్లో చోటు లేదని హితవు పలికారు. అభివ ృద్ధి, ఉపాధి కల్పన వంటి ప్రజాసంబంధిత అంశాలపై చర్చ జరగాల్సిన అవసరం ఉందని, వ్యక్తిగత వ్యాఖ్యలు ప్రజా జీవితాన్ని దిగజారుస్తాయని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావ ృతం కాకుండా రాజకీయ బాధ్యతతో వ్యవహరించాలని కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా సూచించారు.

# కష్టాల్లో ఉన్న కుటుంబానికి అండగా కమాన్‌పూర్ సర్పంచ్

**పెద్దపల్లి జిల్లాకమాన్‌పూర్, క్రైమ్ మిర్రర్.డిసెంబర్ 31: న్యూస్:** కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సుభాష్‌నగర్‌కు చెందిన కౌజుల శ్రీను మంగళవారం సాయంత్రం అనారోగ్యంతో మ ృతి చెందారు.కుటుంబ పెద్దను కోల్పోయిన ఆవేదనలో ఉన్న వారి కుటుంబాన్ని బుధవారం ఉదయం కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ పరామర్శించారు.ఈ సందర్భంగా మ ృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్న అనంతరం,మానవీయ ద ృక్పథంతో ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ మల్యాల రాంచంద్రం గౌడ్,అయిలీ సత్తయ్య,వార్డు సభ్యులు మెరుగు






# కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన రామగుండం ఏసిపి మడత రమేష్

**పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ క్రైమ్ మిర్రర్,డిసెంబర్ 31: న్యూస్** కమాన్‌పూర్ మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్‌ను బుధవారం గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీనియర్ అధికారిగా ఏసిపి రమేష్ స్టేషన్ పనితీరును సమగ్రంగా పరిశీలిస్తూ, పోలీసు యంత్రాంగం ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతపై ప్రత్యేక ద ృష్టి సారించారు. తనిఖీ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, కేసుల నమోదు విధానం, సిబ్బంది హాజరు వివరాలు, ఆయుధాగార నిర్వహణ, సీసీటీవీ పర్యవేక్షణ, శుభ్రతా ప్రమాణాలను ఏసిపి సవివరంగా పరిశీలించారు. ముఖ్యంగా పెండింగ్ కేసుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకొని, విచారణల్లో వేగం పెంచాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా స్పందించాలన్న దిశగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, చట్ట పరిరక్షణలో ఎలాంటి రాజీ పడకూడదని సిబ్బందికి హితవు పలికారు. శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, నేర నియంత్రణకు గస్తీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. సాంకేతిక వసతుల వినియోగాన్ని పెంచి, ఆధారాల సేకరణలో ఖచ్చితత్వం పాటించాలని పేర్కొన్నారు.ఏసిపి తనిఖీ సమయంలో టూ టౌన్ సీఐ ప్రసాద్ రావుతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజగృహాలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

**పెద్దపల్లి జిల్లామంథని, క్రైమ్ మిర్రర్.డిసెంబర్ 31: న్యూస్:** మంథని పట్టణంలోని రాజగ ృహా వేదికగా నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా సాగాయి. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, కొత్త ఏడాదికి స్వాగతం చెప్పే కార్యక్రమాన్ని భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని న్యూ ఇయర్ కేక్ కట్ చేసి, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే నూతన సంవత్సరం ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతిని అందించాలని ఆకాంక్షించారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలని, అభివ ృద్ధి దిశగా అడుగులు వేయాలని కోరారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# నిరంతర పోరాట శీలి బోడ సుదర్శన్‌కు ఘన నివాళి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** నిరంతరం ప్రజా ఉద్యమాలే ఊపిరిగా విద్యార్థి దశ నుండి పోరాటం నిర్వహించిన బోడ సుదర్శన్ మరణం సిపిఐ పార్టీకి మరియు ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మరియు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.బుధవారం రోజున వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలోని మత్స్యగిరి ఫంక్షన్ హాల్లో బోడ సుదర్శన్ సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మరియు డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సుదర్శన్ కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిమాట్లాడారు. అనంతరం కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ పార్టీకి అంకితభావంతో సేవలందించారని, పార్టీ నిర్మాణం, ప్రజాసమస్యల పై పోరాటాలు,కార్మిక రైతు ఉద్యమాల్లో చేసినసేవలుచిరస్మరణీయమనిఅన్నారు.ఆయన జీవితం పార్టీ శ్రేణులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.సుదర్శన్ చిన్ననాటి నుండే విద్యార్థి సంఘం నాయకునిగా మూడు సార్లు వలిగొండ మండల పార్టీ కార్యదర్శిగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా చేనేత సంఘంకి అనేక సేవలు అందించాలని ఆయన కొనియాడారు. సుదర్శన్ ఆశయాలను ముందుకుతీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని పిలుపునిచ్చారు.బోడ సుదర్శన్ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని మరియు వారి కుటుంబానికి రాష్ట్ర పార్టీ జిల్లా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఆయన మృతికి సంతాపం మరియు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని




తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి,సహాయ కార్యదర్శులు,బోలగానిసత్యనారాయణ,చేడే చంద్రయ్య,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోద శ్రీరాములు,కురిమిద్ద శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, కళ్లెం కృష్ణ?,ఎండీ ఇమ్రాన్,ఉప్పల ముత్యాలు,పల్లె శేఖర్ రెడ్డి,పెరబోయిన మహేందర్,ఏశాల అశోక్ చిగుళ్ల లింగం, చేనేత సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశికంటి లక్ష్మీనరసయ్య,సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి జిల్లా కమిటీ సభ్యులు ఎలగందుల అంజయ్య,ఎల్లంకి మహేష్,పోలేపక యాదయ్య,పులిపలుపుల మల్లేశం,బాలగోని సత్యనారాయణ, బొడిగె సుదర్శన్, దుప్పెల్లి సర్పంచ్ ఎండి జావీద్,కట్ల యాదగిరి, సుద్దాల సాయి కుమార్,బోషానబోయిన బొందయ్య,డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,అడ్వకేట్ ఉయ్యాల హన్మాత్ గౌడ్,బోడ సుదర్శన్ భార్య సునీత కూతుర్లు నీలిమ,నిఖిత కుటుంబ సభ్యులు తండ్రి యాదగిరి,అన్న అంజయ్య,తమ్ముడు విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.



## వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రాచీన శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 30(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్రాచీన శివాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి సర్పంచిగా ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి గెలుపొందిన తర్వాత మొదటిసారిగా శివాలయం ని దర్శించుకున్న సందర్భంగా ఆలయ అర్చకులు రాజమౌళి ఉప్పల లింగస్వామిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాంపల్లి సాయినాథ్ గౌడ్,క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునుగంటి రాజు గౌడ్, పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు సురక్షితంగా జరుపుకోవాలి

**సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 30(క్రైమ్ మిర్రర్) :** 2026 నూతన సంవత్సర వేడుకల పేరుతో రోడ్లపై హంగామా సృష్టిస్తూ, అతిగా హద్దు మీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని నారాయణపురం ఎస్ఐ జగన్ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కొత్త సంవత్సరాన్ని స్వాగతించడం ఓ వేడుకగా ఉండాలని, వేధింపులకు హింసకు కారణం కారాదని తెలిపారు. శాంతి భద్రతలు కాపాడడంలో రాజీ ఉండదన్నారు. మత్తులో రోడ్లపై వేగంగా, ఇష్టారాజ్యంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులు కాకూడదన్నారు. పోలీసులు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అప్రమత్తమై పక్కా కార్యాచరణతో రంగంలోకి దిగుతున్నారని తెలిపారు . నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఏవరైన అతిక్రమించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై జగన్ హెచ్చరించారు. ఎక్కడకూడా పోలీస్ అనుమతి లేకుండా న్యూ ఇయర్ కార్యక్రమములు నిర్వహించరాదన్నారు. ఫామ్ హౌస్, గేటెడ్ కమ్యూనిటీలలో అనుమతిలేకుండా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదని తెలిపారు. పరిమితి మించి డీజే సౌండ్ వాడరాదని,ప్రజలను భయాందోలనకు, ఇబ్బందులకు గురి అయ్యే విధంగా క్రాకర్స్, ఆర్.కె స్ట్రా సౌండ్ సిస్టమ్ లేదా అత్యధిక మోతాదులో గల సౌండ్ సిస్టమ్ డి.జె వంటి ఏర్పాట్లు నిషేధించడం జరిగిందన్నారు. ఎందుకంటే కొన్ని ప్రదేశాలలో వృద్ధులు లేదా అనారోగ్యంతో బాధపడుతున్నవారికి, గుండె జబ్బులు ఉన్నవారి ప్రాణాలకు వాటి ముప్పువాటిల్లే అవకాశం ఉందన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలలో నూతన సంవత్సర వేడుకలను ఎక్కువ నిర్వహించే అవకాశం ఉంటుందని కావున ఈ వేడుకల సందర్భంగా ప్రతీ వాహనాదారుడు తూ.చ తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా జాతీయ రహదారులపై, ప్రధాన కూడలిల వద్ద పోలీసు సిబ్బంది చర్యలు తీసుకోనున్నారని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు,నిబంధనలు అమలు తీరును మరింత పటిష్టంగా అమలు పరుస్తున్నట్లు తెలిపారు . ప్రధాన జంక్షన్లలో డ్రంకన్ డ్రైవ్, రోడ్లపై పోలీస్ గస్తీ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలలో సాయంత్రం 6 గంటల నుండి ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు చేపట్టనున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## పద్మశ్రీ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**గండిపేట(క్రైం మిర్రర్):** పద్మశ్రీహిల్స్ కాలనీ సభ్యులంతా కలిసికట్టుగా ఉంటూ తమ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ సూచించారు. బండ్లగూడ జాగీరు పద్మశ్రీహిల్స్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ చేతుల మీదుగా ఈ క్యాలెండర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, పాపయ్యయాదవ్, సయ్యద్, పద్మశ్రీ హిల్స్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లి సీఐ సత్యనారాయణను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

**గండిపేట(క్రైం మిర్రర్):** మైలార్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మైలార్ దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ సత్యనారాయణను బుధవారం భారతీయ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరభంగా బీఆర్ఎస్ నాయకులు మైలార్ దేవ్ పల్లి డివిజన్ యువజన అధ్యక్షులు అక్కెం రాఘవేందర్ యాదవ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లేష్ ముదిరాజ్,మైపి రెడ్డి, నరేష్ యాదవ్, మధు, గోవింద్ రెడ్డి, మహేష్ కురుమ, ప్రశాంత్, పవన్ గుప్తా, సామల రాజు, శేఖర్ తదితరులు సీఐ సత్యనారాయణను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజలంతా ఆనందోత్సవాలతో జీవించాలి

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజలంతా ఆనందోత్సవాల మధ్య జీవించాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ అన్నారు. కాలచక్రంలో మరో ఏడాది కరిగిపోతోంది, గడిచిన తీపి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, చేదు అనుభవాల నుంచి పాఠాలను నేర్చుకుంటూ ముందుకు సాగాలన్నారు. సరికొత్త ఆశలతో, ఆశయాలతో మనం 2026 కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్నామన్నారు. అందరికీ అంతా మంచే జరగాలి అని కోరుకుంటున్నామన్నారు. కొత్త సంవత్సరం అంటే కేవలం క్యాలెండర్ మారడం మాత్రమే కాదు మన ఆలోచనల్లో కూడా మార్పు రావాలని అన్నారు. ఈ ఏడాదంతా ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని కోరుకుంటున్నానన్నారు. విద్యార్థులు తమ చదువుల్లో రాణించాలని, యువతకు మంచి ఉద్యోగ అవకాశాలు లభించాలని, రైతన్నలకు పాడిపంటలు సమ ృద్ధిగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామన్నారు. నవ వసంతం%--% నవ ఉత్తేజం గడిచిన కాలం మనకు ఎన్నో నేర్పించింది ఆ అనుభవమే మనకు రేపటి బాటలో ధైర్యాన్ని ఇస్తుందన్నారు. ఈ కొత్త ఏడాదిలో ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాల వైపు ద ృఢంగా అడుగులు వేయాలని, పట్టుదలతో విజయాన్ని అందుకోవాలని కోరుకుంటున్నానన్నారు. ద్వేషాలు వీడి, ప్రేమతో, ఒకరికొకరు తోడుగా ఉంటూ ఈ సమాజాన్ని మరింత అందంగా తీర్చిదిద్దుకుందాం అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ 2026వ సంవత్సరంలో మీ ఇంట్లో సరిసంపదలను, మీ మనస్సుల్లో ప్రశాంతతను నింపాలని కోరుకుంటూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపున్నానన్నారు.



# ప్రమాదాలను నివారించడానికి ఫ్లైఓవర్ నిర్మాణం

**ఎల్బీనగర్, పనామా నుండి వార్డ్ -డీడ్ స్కూల్ వరకు 600 కోట్లతో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం**

**జి హెచ్ ఎం సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**



**ఎల్బీనగర్ డిసెంబర్ 31,(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):**ఎల్బీనగర్, పనామా నుంచి వార్డ్ %డ% డీడ్ స్కూల్ వరకు తరచూ జరుగుతున్న ప్రమాదాలను పూర్తిగా అరికట్టాలనే సంకల్పంతో స్థానిక వ్యాపారస్తులకు మరియు పరిసర కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 600 కోట్ల నిధులతో ఎలివేటెడ్ కారిడార్ ఫ్లైఓవర్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేసిందని ,ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన డీ పి ఆర్ లు త్వరలోనే అందుబాటులోకి రానున్నాయని, ఆ ప్రాంతాన్ని స్థానికులతో కలిసి ఎల్బీనగర్ బిజెపి నాయకులము పరిశీలించామని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి అన్నారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. ఈ కీలక అంశంపై మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పార్లమెంట్ సమావేశాలలో,జరుగుతున్న ప్రమాదాలను ప్రస్తావిస్తూ స్థానిక సమస్యలను కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గట్కరి కి వివరించడంతో, కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధుల మంజూరు సాధ్యమైందని తెలిపారు. ఈ ఎలివేటెడ్ కారిడార్ ఫ్లైఓవర్ నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి స్పష్టం చేసినట్లు నర్సింహా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఈ ఈ రమేష్, ప్రాజెక్ట్ ఇంచార్జ్ ధర్మారెడ్డి, స్థానికులు పోచబోయిన క ృష? యాదవ్, సత్యనారాయణ రావు, బిజెపి నాయకులు కొత్త రవీందర్ గౌడ్, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, మొరిశెట్టి సంతోష్ కుమార్, నాయిని శ్రీకాంత్ రెడ్డి, సి హెచ్. రవి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ తో పోటీ పడాలి అంటే సాంకేతిక నైపుణ్యత అవసరం - మాటేటి కిరణ్

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** ఖమ్మం నగరంలోని సమర్ధనం ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ధ్రువపత్రాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెంట్రల్ ఈసీ మెంబర్ మాటేటి కిరణ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందరరేగా కిరణ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలి అంటే నైపుణ్యత శిక్షణ అవసరమని అన్నారు. రానున్న రోజుల్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కాలంలోకి ప్రయాణం చేస్తున్నామని. ప్రతి ఒక్కరు సాంకేతిక నైపుణ్యత కలిగి ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో కోడిరెక్క ఉమా శంకర్, విద్యార్థి నాయకులు లింగనబోయిన సతీష్, స్వేచ స్వచంద సంస్థ అధ్యక్షులు గోగుల చంద్ర శేఖర్, మేనేజర్ కల్లేపు అఖిల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులందరికి జీహెచ్ఎంసీ వేతనాలు అమలు చేయాలి

**గండిపేట(క్రైం మిర్రర్):** జిహెచ్ఎంసిలో విలీనమైన అన్ని విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులందరికి జీహెచ్ఎంసీ వేతనాలు అమలు చేయాలని తెలంగాణ మున్సిపల్ సంఘం(ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విస్తరిస్తూ నూతనంగా నార్సింగి సర్కిల్ ఏర్పాటు చేయడంతో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎస్.మల్లేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రంగారెడ్డి జిల్లాప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా సీనియర్ నాయకులు ఎం.శంకరయ్య, మండల ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఎం.బాబురావు, కౌన్సిల్ సభ్యులు డి.బాలరాజ్, శ్రీనివాస్‌లు నార్సింగి డిప్యూటీ కమిషనర్ క ృష?మోహన్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా కార్మికుల సమస్యలపై వినతదిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విస్తరిస్తూ కొత్తగా ఏర్పాటు చేసిన నార్సింగి సర్కిల్ పరిధిలోని ఐదు డివిజన్‌లు నార్సింగి, కోకాపేట, నెక్నాంపూర్, గండిపేట, మణికొండ వివిధ ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు, అన్ని విభాగాలలో కార్మికులందరికీ మున్సిపల్ వేతనాలు కాకుండా జీహెచ్ఎంసీ పరిధిలో ఇస్తున్నటువంటి వేతనాలు అమలు చేయాలని కోరారు. గ్రేటర్ కమిషనర్ ద ృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ హామీ ఇచ్చారు.

## గరికపాడులో 'గరలకంఠ శివుడికి అభిషేకం'

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన చీర్ల మానస అరుణ్ దంపతులు**



**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:**లింగరూపంలో కొలువైన గరలకంఠ శివుడిని దర్శించుకుని పూజిస్తే మోక్షం సిద్ధిస్తుందని విశ్వసిస్తుంటారు భక్తులు. బుధవారం ఉదయం ఉమ్మడి మహాదేవపూర్ మండలంలోని పంకెన సమీపంలోని అరణ్యంలో గరికపాడు స్వయంబు శివలింగానికి సూరారం గ్రామానికి చెందిన నలుమాసుల శివయ్య ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన చీర్ల మానస అరుణ్ దంపతులు ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నలుమాసుల శివయ్య మాట్లాడుతూ..శివ లింగానికి దంపతులు కలిసి అభిషేకం చేయడం వల్ల సంతానం, సంపద, ఆరోగ్యం, సకల అభీష్టాలు నెరవేరతాయి అని ముఖ్యంగా పెరుగుతో అభిషేకం చేస్తే సంతాన ప్రాప్తి కలుగుతుంది, పాలతో ఆయుర్దాయం పెరుగుతుంది, నేతితో మోక్షం, చెరకు రసంతో ఆర్థిక సమస్యల పరిష్కారం వంటివి లభిస్తాయి, శివుడు అభిషేక ప్రియుడు కాబట్టి, నీరు, పాలు, తేనె, పెరుగు, నెయ్యి, చెరకు రసం, పంచామ ృతం వంటివాటితో అభిషేకం చేయవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సూరారం గ్రామానికి చెందిన అయ్యప్ప మాలధారణ భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ తో పోటీ పడాలి అంటే సాంకేతిక నైపుణ్యత అవసరం - మాటేటి కిరణ్

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :**ఖమ్మం నగరంలోని సమర్థనం ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ధ్రువపత్రాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెంట్రల్ ఈసీ మెంబర్ మాటేటి కిరణ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందరరేగా కిరణ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలి అంటే నైపుణ్యత శిక్షణ అవసరమని అన్నారు. రానున్న రోజుల్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కాలంలోకి ప్రయాణం చేస్తున్నామని. ప్రతి ఒక్కరు సాంకేతిక నైపుణ్యత కలిగి ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో కోడిరెక్క ఉమా శంకర్, విద్యార్థి నాయకులు లింగనబోయిన సతీష్, స్వేచ స్వచంద సంస్థ అధ్యక్షులు గోగుల చంద్ర శేఖర్, మేనేజర్ కల్లేపు అఖిల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## గౌడ్ అఫీషియల్స్ & ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర గోపా ఉపాధ్యక్షులుగా గుడిద శ్రీనివాస్ గౌడ్ నియామకం



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** గోపా కార్యవర్గ సమావేశంలో గుడిద శ్రీనివాస్ గౌడ్ ను గౌడ్ అఫీషియల్స్ %డ% ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర గోపా ఉపాధ్యక్షులుగా నియమస్తూ నియమక పత్రాన్ని గౌడ్ అఫీషియల్స్ %డ% ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) రాష్ట్ర అధ్యక్షులు డా బండి సాయన్న గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి. శ్రీనివాస్ గౌడ్ , రాష్ట్ర కోశాధికారి ఎం.రఘునాథ్ గౌడ్ లు అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ గుడిద శ్రీనివాస్ గౌడ్ గోపా ఖమ్మం జిల్లాలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ అయిదు సంవత్సరాలు ఖమ్మం జిల్లా గోపా ప్రధాన కార్యదర్శిగా మరియు ఖమ్మం జిల్లా గోపా అధ్యక్షులుగా పది సంవత్సరాలు పనిచేసారని తద్వారా ఖమ్మం ఉమ్మడి జిల్లా లో గోపా బలపడిందని ఇంతె కాకుండా దాదాపు 25 సంవత్సరాల నుండి గోపా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారని కొనియాడారు . తెలంగాణ రాష్ట్ర గోపా ఎక్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ప్రత్యేక ప్రస్తావన తీసుకుని వచ్చి శ్రీ గుడిద శ్రీనివాస్ గౌడ్ పదోన్నతికి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ తాళ్ళపల్లి రామకృష్ణ గౌడ్ , శ్రీ గుడిద శ్రీనివాస్ గౌడ్ అనుభవాలను గోపాకు రాష్ట్ర స్థాయిలో ఉపయోగించుకోనే ప్రయత్నాన్ని సమావేశంలో బలపర్చడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గోపా కోశాధికారి శ్రీ మొగిలి రఘునాధ్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర గోపా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ సాయి వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు